అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 19 జనవరి 2024 పేజీలు : 04

విలేకర్ల సమావేశంలో పట్టుబడిన నగదు చూపుతున్న పోలీసులు

విడపనకల్లులో రూ.1.75 కోట్ల నగదు పట్టివేత

అనంతపురం, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా విడపనకల్ల మండల కేంద్రంలో ఉన్న చెక్‌పోస్టు వద్ద పోలీసులు చేపడుతున్న తనిఖీలలో రూ.1.75 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పలు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన క్రిష్ణారెడ్డి తల్లని వెర్నా కారులో బళ్లారి వెళ్తున్నారు.

గురువారం ఉదయం విడపనకల్లు చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ ఖాజాహుసేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డిలు తనిఖీలు చేపడుతున్నారు. వీరి వాహనాన్ని ఎస్ఐలు తనిఖీలు చేపట్టాగా 1.75 కోట్ల రూపాయలు పట్టుకున్నారు. ఈ డబ్బుకు ఎలాంటి ఆధారాలు చూపించలేదు. బెంగుళూరులో స్థలం కొనుగోలుకు వెళ్తున్నామని, దాని కోసం ఈ నగదును తీసుకళ్తున్నామని చెప్పారు. కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో డబ్బును తరలిస్తున్న డబ్బును, కారును పోలీసులు సీజ్ చేశారు. తదుపరి చర్య కోసం ఐటి డిపార్టుమెంట్‌కు పంపించారు.

పెద్దవడుగూరు మండలంలో

జెసి ప్రభాకర్‌రెడ్డి పర్యటన

- ఇంటింటా తిరిగి ప్రచారం

పెద్దవడుగూరు మండలం కొండూరు గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి ఓ యువతా మేలుకో.. అంటూ బస్సు యాత్రను పెద్దవడుగూరు మండలంలో చేపట్టారు. యాత్ర రెండో రోజు కార్యక్రమంలో భాగంగా పెద్దవడుగూరు, కొండూరు, ఈరన్నపల్లి, నాగులాపురం, కొట్టాలపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ సమస్యలన్నీ

పెద్దవడుగూరులో పట్టు కోసం

వైసీపీ.. టీడీపీ యత్నాలు

- పోటాపోటీగా నేతల ప్రచారం

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దవడుగూరు మండలంలో గత శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు వైఎస్ఆర్‌సిపికి వచ్చాయి. తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు, యకాడికి, మండలాల కంటే పెద్దవడుగూరు మండలంలోనే గత ఎన్నికల్లో వైసీపీకి ఎక్కువ ఓట్లు రావడంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విజయం సాధించడం విశేషం. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో కూడా పెద్దవడుగూరు మండలం నుంచి ఎక్కువ ఓట్లు తెచ్చుకోవాలని పట్టుదలతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఉన్నారు. పెద్దవడుగూరు మండలంపై పట్టు కోల్పోకూడదని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే వివిధ కార్యక్రమాల పేరుతో పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో పర్యటిస్తూ వచ్చారు. మళ్లీ బుధవారం నుంచి యువత మేలుకో పేరుతో టిడిపి తరపున మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి గ్రామాల్లో తిరగడానికి రూట్‌మ్యాప్ ప్రకటించి పర్యటనకు శ్రీకారం చుట్టారు. బస్సు యాత్ర పేరుతో ప్రభాకర్‌రెడ్డి గ్రామాల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో ఇదే పెద్దవడుగూరు మండల కేంద్రం నుంచి కాలనీల్లో ఇంటింటా తిరిగి ప్రజలను కలుసుకునేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శ్రీకారం చుట్టడం విశేషం. ఇద్దరు బుధవారం రోజు నుంచే పెద్దవడుగూరు మండలంలో ఎన్నికలప్రచారం తరహాలో గ్రామాల్లో పర్యటనకు శ్రీకారం చుట్టడం చర్చనీయాంశంగా మారింది. ఇందులో భాగంగా బుధవారం రోజు ఆ ఇద్దరు నేతలు వే రువేరుగా మాట్లాడిన

మిగతా 4లో...

పెద్దవడుగూరు మండలంలో

ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటన

- ఇంటింటికీ తిరిగి వైసీపీకి ఓట్లు వేయాలని అభ్యర్థన

పెద్దవడుగూరు మండల కేంద్రంలో పర్యటిస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

తాడిపత్రి శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండల కేంద్రంలో గురువారం ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని గెలిపించాలని కోరుతున్నారు. బుధవారం రోజు చేనేతకాలనీ, చిన్నవడుగూరు రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం ఎస్సీ కాలనీ, కోటా కాలనీల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి పర్యటించి నవరత్నాల పథకాల్లో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తెలుసుకుంటూ ముందుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

భూగర్భ జల గణన అధికారిపై హత్యాయత్నం

-ఎస్‌పి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఘటన

-అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు చేసిన దివ్యాంగుల సంఘం నాయకులు

దాడి ఘటనలో గాయపడ్డ రాజశేఖర్ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయానికి కూత వేటు దూరంలో జిల్లా స్థాయి అధికారిపై బుధవారం రాత్రి హత్యాయత్నం జరగడం కలకలం రేపింది. పోలీసులు అందించిన మేరకు వివరాల ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి 10:00 గంటల సమయంలో బయట పనులు ముగించుకొని ఇంటిలోపలికి వెళుతున్న సమయంలో అప్పటికే అక్కడ వేచి చూస్తున్న కొందరు గుర్తు తెలియని దుండగులు మారణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. దీంతో దుండగుల దాడిలో గాయపడ్డ రాజశేఖర్ తన మిత్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై వెంటనే స్పందించిన పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే దుండుగులు అక్కడి నుండి పరారయ్యారు. తీవ్రంగా గాయపడ్డ రాజశేఖర్ రెడ్డిని ప్రథమ చికిత్స నిమిత్తం పుట్టపర్తి పట్టణంలోని సత్యసాయి జనరల్ ఆసుపత్రికితరలించి ప్రాథమిక చికిత్సలు అందించిన అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భూగర్భ జలాల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై గతంలో ఒక సారి దాడి జరగగా, తనకు ప్రాణహాని ఉందని, డిసెంబర్‌లో జిల్లా పోలీసు అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. తన కుటుంబ సభ్యులు, తన శాఖ పై అధికారులే తనను హతమార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ దిశగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మరో మారు ఈ దాడి జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనపై గురువారం అర్బన్ సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి ఇంటి వద్ద సిసి టివి ఫుటేజీ ఆధారంగా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలియజేశారు.

అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు

భూగర్భ జల గణన శాఖ అధికారి రాజశేఖర్ రెడ్డిపై దాడి చేసిన దుండగులను త్వరగా అరెస్ట్ చేయాలని, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అడిషనల్ ఎస్‌పి ఎన్.విష్ణుకు ఫిర్యాదు చేశారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు షఫీ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులు అడిషనల్ ఎస్‌పిని కలసి దివ్యాంగులపై జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అడిషనల్ ఎస్‌పి పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డికి ఫోన్ చేసి దాడికి పాల్పడిన వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.

చిరస్మరణీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 18 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్‌సి మంగమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, ఏడిసిసి చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ భవన్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మెమొంటోలను జిల్లా కలెక్టర్, జెడ్‌పిచైర్‌పర్సన్, తదితరులు అందచేశారు. అంతకు ముందు సామాజిక సమతా సంకల్పంలో భాగంగా నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం సలీమ్,

మిగతా 4లో...

చిన్నారికి మెమొంటో అందచేస్తున్న దృశ్యం

ఉల్లికల్లు హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్‌ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం, సిబ్బందిని అభినందిస్తున్న ఎస్‌పి

- శిక్షపడేలా కృషి చేసిన సిబ్బందికి ఎస్పీ సన్మానం - పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుళ్లకు సత్కారం.. మెమొంటోలు అందజేత

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామంలోకి చిన్న చౌడప్ప హత్య కేసులో (సిఆర్ నెంబర్ 24/2018 యు/ఎస్ 324, 307, 302, 109 ఆర్/డబ్లూ 34 ఐపిసి అండ్ సెక్షన్ 25 ఆఫ్ ఆర్మ్, శింగనమల పిఎస్) నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ ఈ నెల 8వ తేదిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ తీర్పు నిచ్చిన విషయం విధితమే. ఈ నలుగురిలో కీలక నింధితుడికి రెండు జీవిత కాలాల శిక్ష కూడా విధించారు. ఈ కేసులో నింధితులకి శిక్ష పడేందుకు కృషి చేసిన జిల్లా ప్రధాన కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాచమల్లు హరినాథ్‌రెడ్డి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎస్.మల్లిరెడ్డి, కానిస్టేబుళ్లు బి.రామ్మోహన్, సుంకన్నలను జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

జగనన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- సామాజిక సమీకరణలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్తగా యం.వీరాంజనేయులు

- ఎమ్మెల్యే దంపతుల సహకారంతో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ నూతన సమన్వయకర్త ఎంపిక



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డితో శింగనమల సమన్వకర్త యం.వీరాంజనేయులును

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

సామాజిక సమీకరణలో భాగంగా శింగనమల మండలం సి.బండమీదపల్లి గ్రామానికి చెందిన యం.వీరాంజనేయులును శింగనమల సమన్వకర్తగా పార్టీ అధిష్టానం ప్రకటించింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సామాజిక సమీకరణలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్తల మార్పును స్వాగతిస్తున్నాము. ముఖ్యమంత్రి మాటకు కట్టబడి ఒక నిరుపేద ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యం.వీరాంజనేయులును జగనన్న సమన్వయకర్తగా నియమించడం హర్షిస్తున్నామన్నారు. సమన్వయకర్తగా నియమించిన యం.వీరాంజనేయులుకు సహకరిస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాము : యం.వీరాంజనేయులు

సామాజిక సమీకరణలో భాగంగా శింగనమల నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్తగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, తనను ప్రతిపాదించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ఆలూరు సాంబశివారెడ్డికి రుణపడి ఉంటాసన్నారు. నియోజకవర్గ ప్రజలకు తన వంతు సేవ చేస్తానని తెలిపారు.

వైసీపీ నాల్గవ జాబితాలో

ఇద్దరు అభ్యర్థుల పేర్లు ఖరారు

- మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఈరె లక్కప్ప

- శింగనమల ఇన్‌ఛార్జ్‌గా ఎం. వీరాంజనేయులు

- ఇద్దరూ మాదిగ సామాజిక వర్గమే

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

రాబోయే ఎ న్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసేందుకు వీలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మడకశిర నియోజక వర్గానికి ఈరె లక్కప్ప, శింగనమల నియోజక వర్గానికి ఎం.వీరాంజనేయులు పేరును ఖరారు చేస్తూ గురువారం రాత్రి వైసీపీ అధిష్టాన వర్గం అధికారికంగా ప్రకటించింది. నాల్గవ జాబితాలో ఇద్దరు సిట్టింగ్ ఎంఎల్‌ఏలను కాదని కొత్తవారికి ఇవ్వడం గమనార్హం. మడకశిర ఎంఎల్‌ఏ తిప్పే స్వామిని పక్కన పెట్టి నియోజకవర్గ సమన్వయ కర్తగా ఈరె లక్కప్పను నియమించారు. ఈరె లక్కప్ప మడకశిర నియోజకవర్గంలోని గుడి బండ మండల కేంద్రంలో గల పంచాయతీకి మాజీ సర్పంచ్‌గా పనిచేశారు. పల్లెలో మంచి వ్యక్తిగా వైసీపీ కార్యకర్తగా ఉన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎంఎల్‌ఏ స్థాయికి బరిలోకి దిగేందుకు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఈరె లక్కప్పకు అవకాశం రావడంతో ఆ ప్రాంత వైసీపీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా స్థితిమంతుడు కాకపోవడంతో ఎన్నికల్లో ఎలా రాణిస్తారో అని కూడా గుడిబండ వాసుల్లోచర్చ వుంది. ఇదిలా వుండగా శింగనమల సిట్టింగ్ ఎంఎల్‌ఏ జొన్నలగడ్డ పద్మావతి టికెట్‌కోసం గట్టిగా పట్టుపట్టినప్పటికీ శింగనమల స్థాన ంలో కూడా నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా ఎం.వీరాంజనేయులును నియమించారు. తాము నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశామని నిత్యం ప్రజల్లో ఉంటున్నామని అయితే సామాజిక సమీకరణల్లో భాగంగా మార్పు తప్పనిసరి అని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నచ్చజెప్పినట్లు తెలియ వచ్చింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జొన్నలగడ్డ పద్మావతికి ఎంఎల్‌సీ పదవి ఇస్తామని, ఆలూరి సాంబశివారెడ్డికి కూడా పార్టీలో రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు ఇస్తామని కూడా స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎం.వీరాంజనేయులును శింగనమల సమన్వయకర్తగా వైసీపీ అధిష్టానవర్గం పేరు ఖరారు చేసింది. ఏపి నాటక అకాడమీ చైర్మన్ సి.హెచ్.ప్రమీల భర్త ఎం.వీరాంజనేయులు. ఎం.వీరాంజ నేయులు డిగ్రీ వరకూ చదువుకున్నాడు. వీరాంజనేయులు త ండ్రి వెంకటరాముడు చక్రాయిపేట సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు.

ఈరె లక్కప్ప

సీయం జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు..!

-ఉరవకొండలో సభా వేదిక, పార్కింగ్ స్థలాల పరిశీలనలో కలెక్టర్ బి.గౌతమి

-వివిధ అంశాలపై వై.విశ్వేశ్వరరెడ్డితో చర్చించిన కలెక్టర్

పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త

వైఎస్సార్ ఆసరా పథకం కింద స్వయం సహాయ సంఘాల సభ్యుల ఖాతాల్లోకి సాయం జమ చేయడానికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 23న ఉరవకొండకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ బి.గౌతమి తెలిపారు. గురువారం సాయంత్రం ఆమె జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి, ఇతర జిల్లా అధికారులతో కలిసి మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ సమీపంతోపాటు భారత్ పెట్రోల్ బంకు

మిగతా 4లో...

ఎంతో మందికి రాజకీయ భిక్ష పెట్టిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్

- ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారు - మా ఊపిరి ఉన్నంత వరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలతోనే : పరిటాల సునీత

రామగిరి, జనవరి 18 ప్రభాతవార్త

రెండు తెలుగు రాష్ట్రాల్లో మహానీయుడు ఎన్టీఆర్ ఎంతో మందికి రాజకీయ బిక్ష పెట్టారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఆయన కారణంగానే చాలా మంది కీలకమైన పదవులు చవిచూశారని ఆమె వ్యాఖ్యానించారు. రామగిరిలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎన్టీఆర్‌తో తమ కుటుంబానికి ఎంతో బంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆ రో జు ఎన్టీఆర్ పిలుపు మేరకు ప్రజా పోరాటాల్లో ఉన్న పరిటాల రవీంద్ర రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు మా కుటుంబం అంతా నందమూరి, నారా కుటుంబంతోనే ఉందన్నారు. భవిష్యత్తులో కూడా తమ ప్రయాణం ఆ రెండు కుటుంబాలతోనే ఉంటుందని స్పష్టం చేశారు. చాలా మందికి ఎన్టీఆర్ రాజకీయంగా ప్రాధాన్యం కల్పించారని, ఆయన వల్లనే చట్టసభలకు కూడా వెళ్లారని అన్నారు. ఆ మహానీయుడుని స్ఫూర్తితోనే తాము ముందుకు వెళ్తామని, మరోసారి తెలుగుదేశం పార్టీని గెలిపించి ఆయనకు నిజమైన నివాళి అర్పిద్దామని సునీత పిలుపునిచ్చారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

దుర్మార్గ పాలనకు అంతిమ రోజులు....

డి.హీరేహాళ్, జనవరి 18 ప్రభాతవార్త:

అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న తెదేపా కన్వీనర్....

రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి దుర్మార్గ పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వంకు అంతిమ రోజులు దగ్గర పడ్డాయని తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఆయన ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, ఎంపిటిసి మొండి మల్లికార్జున, మాజీ కన్వీనర్ మాకాసి వెంకటేశులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి అంగన్వాడీల సమ్మె శిబిరంకు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, అంగన్వా డీ, వ్యవసాయం ఇలా అన్ని రంగాలలోని వ్యవస్థలను భ్రష్టు పట్టించి తన స్వార్థ రాజకీయాలకు తెరలేపారని ఆయన విమర్శించారు. సిఎం హాయిగా ప్యాలెస్‌లో కాలం వెళ్లదీస్తూ అంగన్వాడీలను రోడ్డు పాలు చేశారని వారు గత 38 రోజులుగా వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మె చేసునతన్న పరిష్కరించక పోగా వారిపై ఎస్మా చట్టం ఉపయోగించడం సీఎంకు ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభు త్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు రూ.4వేల నుండి రూ.10వేలు, ఆయాల కు రూ.2వేల నుండి రూ.4వేలు జీతాలు పెంచడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీఎం ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారు కోరడంలో న్యాయం ఉందని, వారికి జీతాలు పెంచి వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికుల తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడితే సీఎం జగన్‌రెడ్డి రాజ్యాగాన్ని ఉల్లంఘించి వారి ఉద్యమాలపై ఉక్కు పాదం మోపి ఉద్యమాలు చేసే వారిపై కేసులు బనాయిస్తూ భయబ్రాంతులకు గురిచేయడం తగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు ముండ్లపల్లి వెంకటేశులు, శివలింగప్ప, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

తెదేపా నాయకులు, కార్మకర్తలు ఘన నివాళి

డి.హీరేహాళ్, జనవరి 19 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు....

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని తెదేపా నాయకులు, కార్యకర్తలు ఆ మహా నాయకుడిని స్మరించుకున్నారు. గురువారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఘనత ఎన్టీఆర్‌దేనని కొనియాడారు. రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఎన్టీఆర్ ఎప్పుడూ ప్రజల గుండెల్లో ఉంటారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మొండి మల్లికార్జున, ఆ పార్టీ నాయకులు శ్రీరాములు, మాకాశి వెంకటేశులు, తిప్పేస్వామి, కనిగిరి వన్నూరుస్వామి, దేవా, తాయప్ప, బివిఆర్ బించి బసప్ప, విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి హోన్నూరుస్వామి, శివరామ, రామప్ప, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయ శిల్పం విగ్రహావిష్కరణకు తరలి రండి

కుందుర్పి, జనవరి 18 ప్రభాతవార్త

విజయవాడకు బయల్దేరి వెళ్తున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

సామాజిక న్యాయ శిల్పం విగ్రహావిష్కరణకు కదిలి రావాలని ముఖ్యమంత్రి పిలుపు నివ్వడంతో అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఆధ్వర్యంలో కుందుర్పి మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంతకు మునుపు ఎంపిడిఓ కార్యాలయంలో అంబేద్కర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మానవ హారంగా ఏర్పడి అనంతరం విజయవాడ కు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కమలమ్మ నాగరాజు, ఎంపిడిఓ జడ్పిటిసి సభ్యులు రాధాస్వామి, ఎస్సీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా జాయింట్ సెక్రెటరీ నిజాంవలిబాబు, మార్కెట్ యార్డు డైరెక్టర్ సర్పంచు విజయ్ ఎస్ఎంసి చైర్మన్, కుందుర్పి నాగేంద్ర, డిఎం నరసింహమూర్తి, కృష్ణాపురంబాబు మండలంలోని అంబేద్కర్ వాదులు, అభిమానులు నాయకులు అందరూ పాల్గొన్నారు.

వైకాపా ఆత్మీయ సమావేశం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య, పాల్గొన్న వైఎస్ఆర్‌సిపి నేతలు

పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కర్యకర్తలతో కళ్యాణదుర్గంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తలారి రంగయ్య పాల్గొని వారికి ముఖ్యమైన సూచనలు, సలహాలు అందించారు.

మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణకార్యక్రమం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం జనవరి 18 ప్రభాతవార్త, మండల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణాకార్యక్రమంను ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ దాసానాయక్, ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు, ఎంపిపి కభం చంద్రశేఖర్‌రెడ్డి శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు, శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంఛాయితీల కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో శిక్షణా కార్యక్రమంను నిర్శహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ప్రణాళిక వివరించారు మండల అభివృద్ధిపనులు గుర్తించడంలో మెదటి ప్రాదాన్యతగా తాగునీటి అవసరాలకు ప్రత్యేకశ్రద్ధచూపి మిగతావాటిని గుర్తించాలని అన్నారు. మండల అభివృద్ధి ప్రణాళికను పారదర్శకంగా నిర్వహించాలని 2024,2025 సంవత్సరంకుగాను పంఛాయితీల అభివృద్ధిపై ప్రణాళిక అనుభంధ ఎన్‌ఆర్‌జియస్‌తో కలిసి ప్రణాళికను సిద్దంచేయాలని సూచించారు, అనంతరం విజయవాడలో 120 అడుగుల అంబెద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించిన అనంతరం విజయవాడకు బయలుదేరిన బస్సుకు జండాఊపి ప్రారంభించారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన బొలెరో

- 26 గొర్రెలు మృతి 30 గొర్రెలకు గాయాలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త

బొలెరో వాహనం దూసుకెళ్లడంతో మృతి చెందిన గొర్రెలు

మండలంలోని గూబనపల్లి సమీపంలో గురువారం తెల్లవారు జామున గొర్రెల మందపై బొలేరో వాహనం దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 26 గొర్రెలు మృతి చెందగా మరో 30 గొర్రెలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కంబదూరు మండలం కర్తనపర్తి గ్రామానికి చెందిన గొర్రెల యజమాని మారెప్పకు చెందిన 500గొర్రెలు మేత కోసం కర్ణాటకలోని బళ్లారి ప్రాంతానికి వెళ్తున్నాయి. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో గూబనపల్లి సమీపంలో ప్రధాన రహదారిపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టింది. 26 గొర్రెలె అక్కడికక్కడే మృతి చెందగా మరో 30 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే బొలెరో డ్రైవర్ రోడ్డు పక్కన వదిలి పరారయ్యారు. సుమారు 6 లక్షల వరకు నష్టం జరిగినట్లు గొర్రెల కాపరి మాధవయ్య తెలిపారు. తమకు జరిగిన నష్టాన్ని వాహన యజమాని నుంచి చెల్లిచేలా చొరవ తీసుకోవాలని బాధిత గొర్రెల యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి ట్రాఫిక్‌కి అంతరాయం లేకుండా గొర్రెలను రహదారిపై లేకుండా పక్కకు తొలగించారు.

రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలు అవుదాం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

తెలుగువారి ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చేపట్టిన మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిని ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు మొదట రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గురువారంఅనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరానికి ఆశేషంగా తరలి వచ్చి ఘన నివాళి అర్పించాలని తెలియజేశారు.

అయోధ్యలో రామమందిరం ప్రారంభానికి.. విశేష పూజలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త

కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ సిబ్బంది

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట శుభ సందర్భంగా కళ్యానదుర్గం పట్టణంలోని కోట వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానములో జనవరి 22వ తేది సోమవారం విశేష పూజా కార్యక్రమాలు జరుగునని ఆలయ సిబ్బంది తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను శ్రీరాముని సేవకులు ఆవిష్కరించారు. అలాగే శుక్రవారం రోజున మన కళ్యాణదుర్గం పట్టణంలో ప్రధాన రహదారులలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి...

రాయదుర్గం, జనవరి 18 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న తెదేపా నాయకులు...

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ రాజు ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలోను మరియు ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెదేఎపా శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ నాడు ఎన్టీ రామారావు బడుగుల కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించారని అప్పటి నుండి రాజ్యాధికారంలో బిసిలకు, బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిసిలంతా ఏకమై తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఎన్టీరామారావుకు ఘన నివాళులు అర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనాయత్‌బాషా, కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుల్లారి జ్యోతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ గాజుల వెంకటేశులు, కడ్డిపుడి మహబూబ్‌బాషా, జిల్లా అధికార ప్రతినిధి పొరాళ్ల పురుషోత్తం, బిసిసెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, ఎస్సీ సెల్ మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ బండి భారతి, దనార్జున, నాయకుల తిప్పేస్వామి, గుద్దిటి లోకేష్, నాయకుల తిప్పేస్వామి, బుదురు తిప్పేస్వామి, వై.వెంకటేశులు, వేణు, కరేన్న, పై రామాంజి, పై అంజి, వెంకటస్వామి, మోపిరి అశోక్, దాసరి సత్తి, సిరిగేదొడ్డి తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి..

కణేకల్లు, జనవరి 18 ప్రభాతవార్త:

వర్ధంతి జరుపుకొంటున్న తెదేపా నాయకులు

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా మండల కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనంద్‌రాజుల ఆధ్వర్యంలో ఎన్‌టి.రామారావు 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆరాధ్య నటుడిగా, ధైవంగా తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటిన చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్‌టిఆర్ ఎన్నిక కాక మునుపు అవినీతి అక్రమాలతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమై అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడే సమయంలో, కారు చీకటిలో కాంతి రేఖలా తెలుగుదేశం పార్టీని ఏర్పాటుచేసి రాష్ట్రంలో అన్ని వర్గాలకోసం పార్టీ ఉందని తెలియజేసిన వ్యక్తి ఎన్‌టిఆర్ అన్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ఇనుమడింప చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజకీయాన్ని సేవగా మలుచుకోవాలన్న భావన ఆయనకున్నసిద్ధాంతాన్ని మేము అలవరుచుకోవడానికి దోహదపడుతుందని, రాజకీయాల్లో అరుదైన వ్యక్తిని, అదేవిధంగా ఒక నడుడిగానే కాకుండా తెలుగు వాడి ఆత్మాభిమానం దెబ్బతినకుండా ఆత్మగౌరవంతో తలెత్తుకు తిరగడానికి అనేక సందర్భాల్లో తెలియజేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సలీమ్, నాయిబ్రాహ్మణ నాయకులు ఓబుళేష్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

బొమ్మనహాళ్, జనవరి 18 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న తెదేపా మండల నాయకులు...

మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని గురువారం వైభవంగా జరుపుకున్నారు. మండలంలోని ఎల్‌బినగర్, బొమ్మనహాళ్ తదితర గ్రామాల్లో తెదేపా నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగురైతు రాష్ట్రఉపాధ్యక్షులు కొండాపురం కేశవ రెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ, అధికారప్రతినిధి ఎస్పీనాగరాజు, పయ్యావుల అనిల్, పయ్యావుల మోహన్, లారీ చంద్రారెడ్డి, సొల్లాపురం బాబు, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశప్ప తదితరులు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంతమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి ప్రజలకుయనలేని సేవలు అందించాడన్నారు. ఆయన ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశాడని వారుకొనియాడారు. రాజకీయంగానే కాకుండా సినిరంగంలో కూడా ప్రజలకు చేరువైన వ్యక్తి ఎన్‌టిరామారావు అన్నారు. ఆయన ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతాడని వారు పేర్కొన్నారు.

వ్యవసాయ వరి విత్తన ధాన్యం తరలింపు

కణేకల్లు, జనవరి 18 ప్రభాతవార్త:

స్థానిక ఎస్ఎస్ఎం మరియు పిడిడి ఫారములకు చెందిన 135ఎకరాల ఖరీఫ్-2023 సీజనులో పండించిన విత్తన వరి ధాన్యమును ఏపి సిడ్స్ సంస్థ ద్వారా ప్రాసెసింగ్ చేసి, సబ్సీడి ధరపై ఆర్బీకేల ద్వారా రైతులకు సరఫరా చేయుటకు ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు నారాయణ నాయక్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఏపి సీడ్స్ సంస్థ జిల్లా మేనేజర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో విత్తన వరి ధాన్యము తరలింపు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

వాలంటరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం, జనవరి 18 ప్రభాతవార్త:

మున్సిపాలిటి పరిధిలోని 2,6,8,9,12, 15వ సచివాలయాలకు సంబందించిన 4,10,14,12,21,27వ వార్డులలో 8 సెంటర్ల వాలంటీర్ పోస్టులకు ఖాళీగా ఉన్నాయని ఈ కాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేయడానికి 18సంవత్సరాల నుండి 35సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులు వెట్‌సైట్ నందఉ ఈ నెల 24వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని మరియు పూర్తిసమాచారంకొరకు సంబందిత సచివాలయములో గాని, మున్సిపల్ కార్యాయలంలో పనివేళల యందు సంప్రదించాలని మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

కుల గణన సర్వేకు ప్రజలు సహకరించండి

- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

ధర్మవరం, జనవరి 18 ప్రభాతవార్త

మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమగ్ర కుల గణన డేటా సేకరణ ఈ నెల 19 నుంచి 28వ తేది వరకు వార్డు వాలెంటీర్లు, సచివాలయ కార్యదర్శిలు ఇంటింటాసర్వే నిర్వహిస్తారని, ఇందుకు పట్టణ ప్రజలందరూకూడా సరిఅయిన సమాచారానికి సహకరించానలి మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మీ వార్డులో వాలెంటీర్లు కార్యదర్శిలు వచ్చినప్పుడు సరియైన సమాచారాన్ని అందించితే అక్కడికక్కడే కుల గణనా ఆన్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కుల గణన సర్వేకు ప్రజలు ఎటువంటిఆధారాలు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. వాలెంటీర్లు, కార్యదర్శిలు వచ్చినప్పుడు ఎవరైనా మిస్ అయితే వారికి తిరిగి ఐదు రోజులు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ నమోదు చేసిన తర్వాత ఇంటియజమాని వేలిముద్రలచే మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ ప్రజలందరూ కూడా సహకారంలో సహకరించి, ఈ కుల గణన సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రొద్దం, జనవరి 18 ప్రభాతవార్త

సంకల్ప యాత్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గురువారం రొద్దం మండలం తాడంగిపల్లి పంచాయితీలో జరిగింది. ఈ కార్యక్రమంలో 2047 సంవత్సరంకు భారతదేశమును అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఉన్నటువంటి ప్రజలందరికీ కూడా కేంద్ర ప్రభుత్వం పథకాలను అందించే లక్ష్యంతో ఈ యాత్రను నవంబర్ నెలలో జార్ఖండ్ రాష్ట్రంలో ప్రారంభించడం జరిగింది. అందులోభాగంగా గురువారం మన పంచాయితీలో ఈ కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడానికి ప్రభుత్వ అధికారులు వారి యొక్క శాఖలలో అర్హతలు, వారి యొక్క లబ్దిదారులకు వాటి ద్వారా లబ్ది పొందాలని సలహాలు సూచనలు అందించారు. ఉజ్వల యోజన పథకంద్వారా గ్యాస్‌పొందే లబ్దిదారులకు గ్యాస్‌స్టవ్‌లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడంగిపల్లి పంచాయితీ సర్పంచు మహాలక్ష్మి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, రొద్దం మండల బిజెపి అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, ఎస్ఆర్ఇజిఎస్, ఎపిఓ, రషీద్‌ఖాన్, హెల్త్ డిపార్ట్‌మెంట్, ఐసిడిఎస్ సిఎడిటి, అగ్రికల్చర్, పంచాయితీ సెక్రెటరీ ముత్యాలనాయుడు, శాఖల మండల అధికారులు బిజెపి నాయకులు ఆదినారాయణ మహాదేవ ప్రకాష్ సురేష్, తాడంగపల్లి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ధర్మవరం, జనవరి 18 ప్రభాతవార్త

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరితారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని ధర్మవరం పట్టణంలోని ఎన్టీఆర్‌సర్కిల్‌లోని, అదే విధంగాకొత్త పేటలో గల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నాటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ముందుగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలు తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయే విధంగా చేశారన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలుగు ప్రజలు ఎవరు కూడా ఆయనను మరువరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

హిందూపురం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను గురువారం హిందూపురం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్‌టిఆర్ నిలిచి వుంటారని ఎన్‌టిఆర్ మరువలేని మనిషి ఆని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మినారాయణ, కొల్లకుంట అంజనప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవోదయ 6వ తరగతి ప్రవేశపరీక్షకు ఏర్పాట్లు పూర్తి

లేపాక్షి, జనవరి 18 ప్రభాతవార్త

లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి 6వతరగతిలో ప్రవేశానికి ఈ నెల 20వతేదీన నిర్వహించనున్న ప్రవేశపరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ ఎం.నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు నవోదయ విద్యాలయంలో 80 సీట్లు వుండగా 8857 మంది ప్రవేశపరీక్షకు హాజరవుతారన్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణకు ఉమ్మడి జిల్లాల్లో 34 పరీక్ష కేం ద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రవేశ పరీక్షలకు రిజిస్టర్ చేసుకున్న వారు రిజిస్ట్రేషన్ నెంబర్, పాస్‌వర్డ్, పుట్టిన తేదీ వివరాలు ఉపయోగించి అడ్మిట్ కార్డులు వెబ్‌సైట్‌లో పొందవచ్చన్నారు. శుక్రవారం అనంతపురంలోని జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో సెంటర్ సూపరింటెండెంట్లు, పరీక్ష కేంద్రాల అబ్జర్వర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏవైనా సందేహాలు వుంటే 9573287480, 9493832164, 8412054394, 9485235387కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

లేపాక్షిలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

లేపాక్షి, జనవరి 18 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి లేపాక్షి మండలం ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా లేపాక్షి మండలం నుండి మెజార్టీ ఓట్లు తెలుగుదేశం ప

03ATP18_03ATP18.qxd 19-01-2024 AM 12:21 Page 1

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్...బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదలపాలిట పెన్నిది నందమూరి తారక రామారావు,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని నినాదించిన మహనీ యుడు,టీడీపీ వ్యవస్థాపకులు సమైక్యాంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులని శింగనమల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో ఆయన 28వ వర్ధంతి సందర్భంగ ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఎన్టీరామారావు తెలుగుదేశంపార్టీని ఏర్పాటు చేయడంతో బడుగు బలహీన వర్గాలపై పెత్తందారి చేస్తున్న వ్యవస్థని రూపుమాపారు కొందరికే పరిమితమైన చట సభల్లో అదికారాన్ని బడుగు బలహీన వర్గాలకు చేరువ చేసిన మహానీ యుడు ఎన్టీఆర్‌ని కొనియాడారు.ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ పేరు మారుమోగిపోయినది.తెలుగింటి ఆడపడు చులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మైనార్టీలకు రాజకీ యంగా అభివృద్ధి చేసేందుకు స్థాని క సంస్థలలో కో ఆప్షన్ పదవులు కట్ట బెట్టారు. పేదలకు అనేక సం క్షేమ పథకాలు ప్రవేశపెట్టారు .తె లుగు జాతిని తెలుగు ఖ్యాతిని ప్ర పంచంలోని నలుదిక్కులు వ్యాపి ంపచేసి తెలుగు ప్రజల ఆత్మగౌర వం నిలబెట్టిన యుగపురు షుడు ఎన్టీఆర్‌ని అన్నారు. ఈ కార్యక్రమ లో టీడీపీ నాయకులు టిడిపి జిల్లా ఉపా ధ్యక్షులు పసుపుల హనుమం తురెడ్డి,దండు వారి పల్లి ఆదినారాయణ, రవీంద్ర, ఓబులపతి, కెకెఅగ్రహారం రాము, బాబా ఫకృద్దీన్, టోపివలి, సుధాఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు అర్పిస్తున్న శ్రావణీశ్రీ

మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి - ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశాన్ని స్థానిక ఉపా ధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బి.నర్సింహులు విచ్చేసి ప్రసంగి స్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు జులై 2023 నుంచి అమలు చేయాల్సి ఉన్న 12వ పిఆర్సి ఇంకా ఆలస్యమవుతున్నందున సత్వరమే 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి అమలు చేయాలని ఈ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా 11వ పిఆర్‌సి బకాయిలు ఇవ్వకుండా సాచివేత ధోరణి అవలం భిస్తుంది. కావున అపరిస్కృతంగా ఉన్న అనేక ఉద్యోగ ఉపాధ్యాయ రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిఏ బకాయిలు సరెండర్ లీవ్ పిఎఫ్ లోన్లు అదే విధంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్‌లోన్‌లు తక్షణమే మంజూరు చేయాలని విద్యా రంగానికి విఘాతం కలిగిస్తున్నాం జీఓ నెంబర్ 117ని రద్దు చేసి వేలాది మంది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రాయల్ వెంకటేష్, ఎస్.సిరాజుద్దీన్ ప్రసంగిస్తూ మధ్యంతర భృతిని, ఇతర దీర కాలిక అపరిస్కృత సమస్య లను పరిష్కరించకపోతే ఏపిటిఎఫ్ ఆధ్వర్య ంలో ఫిబ్రవరి నెలలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

వికలాంగునిపై హత్యాయత్నం చేసిన వారిని అరెస్టు చేయాలి
- విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

సమాజంలో వికలాంగుల పట్ల దయాదాక్షణం లేకుండా విచక్షణ రహితం గా దాడులు చేస్తూ వికలాంగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని రాష్ట్ర ంలో ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని అటువంటి దాడులు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించి ఉంటే నేడు పుట్టపర్తి జిల్లాలో వికలాంగుడు రాజశేఖర్‌రెడ్డిపై హత్యయత్నం జరిగేది కాదని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకొని హత్యాయత్నానికి పాల్పడిన నింధితులు ఎంతటి వారైనా తక్షణమే అరెస్టు చేయానలి వారు డిమాండ్ చేశారు. అలా జరిగిన పక్షంలో పుట్టపర్తి ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నతోపాటు ఎం ఆర్‌పిఎస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు స్వరప్పా ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజినేయులు, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు నిషాద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి

తెలుగు వారి గుండెల్లో కొలువైన నందమూరి తారక రామారావు

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగు వారి గుండెల్లో కొలువైన నందమూరి తారక రామారావు యుగ పురుషుడని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికా ర ప్రతినిధి దండు శ్రీనివాసులు టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ జీలాన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుగుంట్ల గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్తకు దండు శ్రీనివాసులు 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి కుళ్లా యప్ప, దాస రి గంగాధర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ బండి పరుశురామ్, బిసి సెల్ బండి పరు శురామ్, ఆదినారాయణ, కాయల సురేష్ యాదవ్, దండు సతీష్‌రాయల్, బెస్త నారాయ ణస్వామి, డేరంగుల శంకరయ్య, నాయక్, అంకన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

రేపు నవోదయ ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

నగరంలో ఉపాధ్యాయ భవన్ లో గురువారం నవోదయ ప్రవేశ పరీక్షకు సంబంధించి సిఎస్, డిఓల సమావేశం నిర్వహి ంచా రు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ పరీక్షల విభాగం ఏసి గోవిం దనా యక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేది ఉదయం 11:30 గంటల నుంచి మధ్యా హ్నం 1:30 గంటల వరకు జవహర్ నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అనంతపురం ఉమ్మడి జిల్లాలో పూర్తి చేసామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8857 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కానున్నారని, ఈ పరీక్షల కు 34 సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధన ప్రకారంగా విధులు నిర్వహించి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిం చాలని సిఎస్ డిఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ యం. మాట్లాడుతున్న ఏసి గోవిందనాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏసి గోవిందనాయక్

ఓటింగ్ మిషన్‌పై ప్రజలకు అవగాహన

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ప్రజలకు ఓటింగ్ మిషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి సుధారాణి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆరు మండలాల ఎన్నికల అధికారు లతో ఆమె ఓటింగ్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో చైతన్య ంతెచ్చేందుకు ప్రతిరోజు 3, 4 గ్రామాల్లో తమ అధికారులు ఓటింగ్ మిష న్‌పెట్టి ప్రజలకు ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలి పారు. ఈ కార్యక్రమంలో శింగనమల తహశీల్దారు ఈశ్వరమ్మ, గార్లదిన్నె తహశీల్దారు, ఈడిటి రామ కృష్ణ, సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నప్ప యాదవ్, సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సుధారాణి

సదరం క్యాంపు వాయిదా - డాక్టర్ రమణానాయక్

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో నేడు(శుక్రవారం) జరగాల్సిన సదరం క్యాంపును సోమ వారం (22)న నిర్వహిస్తున్నట్లు కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ రమణానాయక్ తెలిపారు. గురువారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల ఇక నుంచి సదరం క్యాంపు ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

డా.రమణా నాయక్

కొడిమికి చేరిన అయోధ్య అక్షింతలు

అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:

అయోధ్య రామాలయం ఈ నెల 22న ప్రారంభించుడంతో దేశంలోని అన్నీ గ్రామాలకు అయోధ్య అక్షింతలు పంపడం జరుగుతుంది అందులో భాగంగా అనంత రూరల్ మండలంలోని కొడిమి పంచాయితీకి చేరడంతో వాటీని భక్తులు గ్రామ పెద్దలు చిన్న పిల్లలతో కలసి అయోధ్య అక్షింతలు తీసుకవెళ్లి గ్రామంలో ఊరేగించి గ్రామంలోని ఇంటింటికి పంచిపెట్టారు.

అయోధ్య అక్షింతలను కొడిమిలో ఊరేగిస్తున్న భక్తులు,చిన్న పిల్లలు

అనంతపురం నగరపాలక కమీషనర్‌కు అభినందనలు
తెలిపిన ఆర్ఇఎఫ్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టి న అనంతపురం నగర పాలక కమిషనర్ స్వరూప్ ఐఏఎస్‌ని కలిసి అభినందిస్తున్న రిజర్వేషన్ ఎంప్లాయీస్ నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్.రామ చంద్ర గౌరవ అధ్యక్షులు వలగొ ండ రామకృష్ణ రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణ బిసి, ఓబిసి సం ఘం అధ్యక్షుడు పిడుగు శ్రీనివాసులు జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏ.గోవిందు, రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున రఫి తదితరులు పాల్గొని అభినందిస్తూ రిజర్వేషన్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడుతారని బహుజన ఉద్యోగుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని తెలియజేయడం జరిగింది.

కమిషనర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేతలు

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నియోజక వర్గ పరిధిలోని బుక్కరాయ స ముద్రం మండలం నీలారెడ్డిపల్లి గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి శింగనమల మండలం నుంచి పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాల్గొన్న వారిలో టిడి పి నాయకులు సి.వెంకటేష్, బోయ సత్యనారాయణ, బెస్త శంకర్, రాజశేఖ ర్ యాదవ్, శంకర్‌నారాయణ, రాము, కురాకు రాముడు, శంకర్ రాయల్, ఎరికలప్ప, జడేజా, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జన్మదిన వేడుకలు

బుక్కరాయసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగ వైసీపీ నాయకులు కేక్ కటౌచేసి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు.ఈ సందర్భంగ వైసీపీ నాయకులు మాట్లడుతూ శింగనమల నియోజకవర్గం అభివృద్ధి విషయ ంలో ఎమ్మల్యే ప్రత్యేక ముద్ర వేసుకున్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి సాగు నీరు అందించారని గుర్తుచేశారు.నియోజక అభివృద్ధికోసం శ్రమిస్తూ ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గువ్వల రాజశేఖర్‌రెడ్డి,జెసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, పురుషోత్తం,వైస్ఎంపీపీ2 సాకే లక్ష్మనారాయణ,ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి,కాలవ సాయి,వాలంటీరు శివా,తదితిరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగ కేక్‌కట్‌చేస్తున్న వైసీపీ నాయకులు

వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి
- ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:

వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో రైతులు పుట్టగతులు లేకుండా చేస్తారని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మోటర్లకు విద్యుత్ మీట ర్లు ఏర్పాటు చేయరాదని విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుతల మల్లికార్జున మాట్లాడు తూ 2019 ఎన్నికల సమయంలో రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మాత్రం వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఇప్పటికే పక్క రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏలాంటీ భారం మోపకుడదని కేంద్ర ప్రభుత్వానికి వద్దని చెప్తుండగా ఏపి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తూ రైతులకు తెలియ కుండానే వారి వద్ద సం తకాలు తీసుకుని వారి వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పంటలు పండక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో మ ళ్ళీ వ్యవసాయ మోటర్లకు వి ద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి రైతులకు మరింత భారం మోప డం జరుగుతుందని కావున ప్ర భుత్వం వెంటనే విద్యుత్ మీట ర్లు ఏర్పాటు చేసే ఆలోచన ను విరమించుకోవాలని లేదంటే వ చ్చే ఎన్నికలలో రైతులు అంద రు ప్రభుత్వానికి బుద్ధిచెప్పి వైఎస్సార్‌సిపికి పుట్టగతులు లేకుండా చేస్తార న్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ,వన్నారెడ్డి,మండల కార్యదర్శి రమేష్, రాకెట్ల రాము,వెంకట రాముడు, గోవిందనాయక్,నారాయణ స్వామి,ఎర్ర పోతన్న, రెడ్డప్ప, నాగభేషణం, నరసి ంహులు,వేణుగోపాల్, సల్మాన్, విజయ్, నాగరాజు, వెంకటేస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు.

ప్రజాభివృద్ధికి పాటుపడ్డ మహోన్నతుడు ఎన్టీఆర్

పామిడి, జనవరి 18 ప్రభాతవార్త

సినీరంగంలో ప్రత్యేకమైన గుర్తింపును సంపాందించి రాజకీయాల్లోకి వచ్చి న అనతికాలంలో ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన ఎన్టీఆర్ ప్రజాభి వృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నతుడని టిడిపి పట్టణ అధ్యక్ష కార్య దర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, ఎన్టీఆర్ వీరాభి మాని, గ్రామపంచాయతీ మాజీ సభ్యులు హమాలి గోపాల్ కొనియాడారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నంద మూరి తారక రామారావు వర్ధంతిని పురష్కరించుకుని టిడిపి శ్రేణులు గురు వారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పి ంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఎన్టీఆర్ సేవలు రాజకీ యాలకే వన్నె తెచ్చాయని తెలిపారు. అప్పటి కాంగ్రేస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశంపార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ప్రజల అభిమానంతో అధికారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మద్యపాన నిషేదం, రెండు రూపా లకు కిలో బి య్యం ఇతరత్ర పథకాలను తీసుకొచ్చి నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డ మహానేత ఎన్టీఆర్ అంటూ ప్రతిఒక్కరూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో టిడిపి మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ రఫీ, పట్టణ కన్వీనర్ కొట్ట ం మా లిక్, బాబా ఫకృద్దీన్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబో తుత శ్రీనివాసులు, ఈడిగ సాధికార కమిటీ జిల్లా ఉపాద్య క్షులు గాదిలింగప్పగౌడ్, నాయ కులు కరూరు శివశంకర్, సూర్య నారాయణ, పి.కొండాపురం శ్రీని వాసులు, జాఫర్‌సాధిక్, షేక్షావళి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న టిడిపి శ్రేణులు.

విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సిఎం జగన్ శ్రీకారం
- పామిడిలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఓ ప్రభాకర్ నివాళులు

పామిడి, జనవరి 18 ప్రభాతవార్త

విజయవాడ స్వరాజ్య మైదానంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అం బేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించి జాతికి అం కితం చేసే మహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకా రం చేడుతుండటం శుభపరిణాం అని ఎంపిడిఓ ప్రభాకర్ పేర్కొన్నారు. సమాజిక న్యామ మహాశిల్పం, సామాజిక సమతా సంకల్ప పేరుతో విజయ వాడలో జగన్మోహన్‌రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహ విష్కరణ కార్యక్రమానికి సంఘీభావంగా గురువారం ఎంపిడిఓ ప్రభా కర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు డాక్టర్ అంబేద్కర్ అ ని కొనియాడారు.

విజయవాడ స్వరాజ్య మైదానం నందు సామాజిక న్యాయ మహాశిల్పం పేరుతో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహా న్ని నెలకొల్పిన ప్రభుత్వం స్మృతి వనాన్ని తీర్చిదిద్ది విగ్రహ కింద బాగంలో ఆయన జీ చరిత్రకు సంబందించిన ఫోటో గ్యాలరీ, శిల్పాలు, పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయటం గర్వించ దగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో గ్రా మపం చా యతీ కార్యదర్శి చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎంపిడిఓ ప్రభాకర్.

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు
- కమిషనర్ మేఘ స్వరూప్

అనంతపురం, జనవరి17 ప్రభాతవార్త

పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీర్లతో కమిష నర్ మేఘస్వరూప్ తన చాంబర్ నందు సమావేశం నిర్వహించా రు. చెత్త సేకరణ, తరలింపుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు ఆదేశాలను జారీ చేశారు. 1 నుండి 6 వరకు సర్కిల్‌లలో చెత్త నిర్వహణను సంబంధిత సిబ్బంది విధిగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కార్మికులపై వదిలేసి ప్రేక్షకపాత్ర పోషిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి డివిజన్ నుంచి చెత్త తరలించేలా చూడాలన్నారు. ఎప్పటి కప్పుడు కంపోస్టు యార్డుకు చెత్త తరలించాలన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం తీసుకోవాలని, ఆ దిశగా ప్రజలకు అవగాన కల్పించాలన్నారు. ప్రజలు సైతం చెత్తను ఎక్కడపడితే అక్కడ పారే యకుండా కార్మికుల చేతికి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఈఈ సూర్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం నిర్వ హిస్తున్న కమిషనర్ మేఘస్వరూప్

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్ఐ

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా మండల వ్యాప్తంగా ఎవరైనా అసా ఘీక కార్యక్రమాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుం టామని శింగనమల ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎక్కడైనా గ్రామాల్లో పేకాట, కోడిపందెం, మట్కా, క్రికెట్ బెట్టింగులు లాంటి వాటికి పాల్పాడితే, గుట్కా మద్యం వంటి వి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై తీవ్ర చర్యలు ఉంటాయని, అలాంటి వాటికి పాల్పడే వారి వివరాలను 9346010580కు సమాచారం అందించాలని వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ధర్మవరం పట్టణాన్ని అభివృద్ధి బాటలోనడిపిస్తాం
-చేనేత కుటుంబాలపై ప్రత్యేక దృష్టి
- పరిటాల శ్రీరామ్

ధర్మవరం, జనవరి 18 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో స్థానిక తేదేపా కార్యాలయంలో తొలుత పలువురు చేనేత కుటుంబాలు వైకాపా నుంచి తేదేపాలోకి చేరిన వారికి కండువాలు వేసి సాద రంగా ఆహ్వానించారు. అనం తరం పార్టీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడు తూ.. ఇటీవల పట్టణంలో చేపట్టిన ఐదు రోజుల పాదయాత్ర నాకు చాలా నేర్పిందని విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ పట్టణంలో చేనేత ఆత్మహత్యలు లేని చూస్తానని హ్యాండ్ లూమ్స్‌ని కాపాడడమే నా ప్రథమ కర్తవ్యంగా వ్యవహరిస్తానని పాదయాత్రలో నా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యనుపరిష్కరిస్తానని శ్రీరామ్ పేర్కొన్నారు. నేతకార్మికులు నేసిన చీరలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, వారికి రాయితీలు పునరుద్ధరించడం, వారికిప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి, ఎలాంటినిబంధనలు లేకుండా అన్ని రకాల స్కీమ్స్ వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నారా లో కేష్ ద్వారాచేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానని ఆయన తెలిపారు. ఇదే తరహాలో మహిళల కోసం స్టిచ్చింగ్ యూనిట్లు తీసుకొస్తామని ఉపాధి లేని మహిళలకు ఉపాధి కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. దర్మవరాన్ని సమస్యల దిబ్బగా మార్చేశారని అర్హత ఉన్న ప్రతి ఒక్కరితోపాటు 60 ఏళ్లు నిండిన వారికి కూడా ఇంటి పట్టాతో ఇళ్ల నిర్మాణాలు చేయించే బాధ్యత తీసుకుం టామన్నారు. ధర్మవరం 20 ఏళ్లుగా ఎంతో అభివృద్ధి చెందిందని, కానీ ఆ నాడు వేసిన తాగునీటి పైప్‌లైన్లేనేటికీ ఉన్నాయన్నారు. అందుకే చాలా ప్రాంతాల్లో నాలుగైదు రోజులకు ఒకసారి కూడా తాగునీరు రావడం లేదన్నారు. ఇక్కడ నిర్మిస్తున్న ఓవ

04ATP18_04ATP18.qxd 19-01-2024 AM 12:12 Page 1

కదిరిలో వైకాపాకు భారీ షాక్

- వైకాపా యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి టిడిపిలోకి చేరిక
- సాదరంగా ఆహ్వానించిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు

కదిరి, జనవరి 18 ప్రభాతవార్త

కదిరి అధికార పార్టీ వైకాపాలో అసమ్మతి రాగం రోజురోజుకు ఎక్కువైంది. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా వలసబాట పడుతున్నారు. అందులో భాగంగా వైకాపా నియోజకవర్గ యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలోకి చేరారు. పవన్‌తోపాటు కదిరి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామకృష్ణరెడ్డి, కౌన్సిలర్ మహబూబ్ బాషా, ఇదాయతుల్లా, తదితరులు పార్టీలోకి చేరారు. చేరిన వారికి చంద్రబాబు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. కదిరి వైకాపా నుంచి యువనాయకులు పార్టీని వీడటంతో ఆ పార్టీ దిగువస్థాయి శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల విసిగిపోయి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు పార్టీలోకి చేరిన వారు తెలుపు తున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీతోపాటు తలుపుల, గార్లపెంట, ఎన్‌పికుంట, నల్లచెరువు, తనకల్లు మండ లాల నుంచి పెద్ద ఎత్తున వైకాపాను వీడి తెలుగు దేశం పార్టీలోకి చేరారు. అధికార పార్టీలో వర్గ పోరుతో సతమత మవుతుండగా తెలుగుదేశం పార్టీలో జోరు మొదలైందని రాజకీయ విశ్లేషకులు తెలుపు తున్నారు.

పార్టీలోకి చేరిన వారితో కందికుంట వెంకట ప్రసాద్, చంద్రబాబు

పేద కుటుంబాలపై భారం పడకుండా వడ్డీ రీఎంబర్స్ మెంట్

- జిల్లా సంయక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా , జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా ప్రభుత్వమే స్థలం ఇచ్చి, ఇళ్ళు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు బ్యాంకు రుణాల సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలియజేశారు. గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు రుణంపై వడ్డీ రీ ఎంబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటనారాయణ, ఓఎస్‌డి చంద్రమౌళి రెడ్డి, ఈఈ నాగరాజు, ఎఇలు గౌసిమో ద్దీన్, ప్రవల్లిక పలువురు లబ్ధిదారులు, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు బ్యాంకులు అందించే రుణం పై భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అంది స్తూ ఆ పై వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తున్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా స్వయంగా సహాయక బృందాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రూ.35 వేల చొప్పున బ్యా ంకుల ద్వారా 54,441 మందికి రూ.191.80 కోట్లు లబ్ధి రాగా, ఇందులో 1440 మందికి మొదటి దశ వడ్డీ రీఎంబర్స్‌మెం ట్‌కకుగాను రూ.1,58,87,909 మెగా చెక్‌ను జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందించారు.

ప్రత్యక్ష ప్రసారంను వీక్షిస్తున్న జాయింట్‌కలెక్టర్, అధికారులు

మెగా చెక్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

జిల్లాలో 10వేల టన్నులకుపైగా కందులు కొనగోలు చేయాలని లక్ష్యం..!

- అన్ని రైతు భరోసా కేంద్రాలు, ఎంఎల్ఎస్ పాయింట్లలో కందుల కొనగోళ్లు - కందుల కొనగోలు కేంద్రం ప్రారంభంలో పౌరసరఫరాలశాఖ డీయం జె.రవీంద్ర - తేమ 12శాతం మాత్రమే ఉండాలన్న నిబంధనలు సడలించాలని కోరిన రైతులు

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త

రైతుల నుండి జిల్లా వ్యాప్తంగా 10వేల టన్నులకుపైగా కందులను కొనగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని పౌరసరఫరాలశాఖ జిల్లా మేనే జర్ జె.రవీంద్ర తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పౌరసరఫ రాల శాఖ ఆధ్వర్యంలో కందుల కొనగోలు కేంద్రాన్ని గురువారం ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కందుల కొనగోళ్లు జిల్లాలోని అన్ని ఆర్‌బీకేలు, ఎంఎల్ఎస్ పాయి ంట్లలోనూ రెండు నెలలకుపైగా ప్రస్తుతం సాగులోవున్న పంట చేతికందే వరకు కూడా నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. ట్రాన్స్‌పోర్టేషన్, గోనెసంచులు, లేబర్ చార్జీలను రైతులే పెట్టు కుంటే వారి నుండి క్వింటాల్ కందులను 9,385 రూపాయల చొప్పున కొనగోలు చేయడం జరుగుతుందన్నారు. కందుల ధర ఏరోజు ఆరోజు సీయం యాప్ ఆధారంగా నిర్ణయించడం జరు గుతుందన్నారు. రైతుల నుండి కందులు సేకరి ంచిన తరువాత 4 రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బును జమ చేయడం జరుగు తుందన్నారు. అంతకుము ందు రైతులతో డీయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతుల నుండి కొనగోలు చేసే కందుల్లో వ్యర్థాలు 2.0శాతానికి మించరాదని, ఇతర పప్పుగింజలు 3.0 శాతం, ఇతర తిండి గింజలు 1.0 శాతం, దెబ్బతిన్న, కొంచెం దెబ్బతిన్న గింజలు 3.0శాతం, నూకలు, బద్దలు 3.0 శాతం, పురుగు పట్టిన గింజలు 3.0శాతం, తేమ 12.0శాతం, అపరి పక్వ, ముడతలు పడిన గింజలు 3.0శాతం ఉండాలని వివరించారు. దీంతో స్పందించిన రైతులు తేమశాతం నిబంధనలను సడలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, ఎంఎల్ఎస్ పాయింట్ స్టాకిస్టు చంద్రశేఖర్, వ్యవసాయశాఖ ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, సీఈఓ మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరబెట్టి కందులను పరిశీలిస్తున్న పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ జె.రవీంద్ర

మాట్లాడుతున్న డీయం జె.రవీంద్ర

క్రికెట్ టోర్నమెంట్ విజేత పెద్దవడుగూరు జట్టు

యాడికి, జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ మైదానంలో రామకృష్ణారెడ్డి స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లో పెద్దవడుగూరు - యాడికి జట్లు తలపడ్డాయి. ఇందులో పెద్దవడుగూరు జట్టు విజయం సాధి ంచింది. విజేతలకు ప్రథమ బహుమతి 30 వేల రూపాయలను దాత బొరుగుల విజయకుమార్ అందచేశారు. రెండవ బహుమతి యాడికి జట్టుకు 20 వేల రూపాయలను దాత కోడూరు రామసుబ్బారెడ్డి అందచేశారు. మూడవ బహుమతి పెద్దపప్పూరు మండలం నరసాపురం జట్టుకు 10 వేల రూపాయలను దాత బాలచం ద్రారెడ్డి అందచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఫైనల్ మ్యాచ్‌ను తిలకించారు. గెలుపొ ందిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతు లు, కప్పులు అందచేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, బాలరమే ష్‌బాబు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కాసా చంద్రమోహన్, కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందచేస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

చిరస్మరణీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్: జిల్లా కలెక్టర్ పం.గౌతమి

(మొదటి పేజీ తరువాయి)డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభా స్కర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్ ఘర్‌రిజ్వాన్, ఏడిసిసి చైర్‌పర్సన్ లిఖిత, తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం టవర్‌క్లాక్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మార థాన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరాలను ఎమ్మెల్యే, జెడ్‌పిచైర్స్‌న్, మేయర్, డిప్యూటి మేయర్లు, తదిత రులు ప్రారంభించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9 నుండి 19వతేదీ వరకు జిల్లాలో వివిధ కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బావితరాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజంలో మార్పుకోసం, సమానత్వం తీసుకరావడం కోసం, బడుగు, బలహీనవర్గాలకు సమాన హక్కు కల్పించేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయనకు గౌరవం అందించాలని 10 రోజుల పాటు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రభుత్వం నుండి ఎస్‌సి, ఎస్‌టిలకు అందించాల్సిన సంక్షేమ ఫథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యతోనే మార్పు వస్తుందని విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. నాడు - నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని డాపౌట్స్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అర్హత వున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపచేస్తామన్నారు. అనంతరం జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం బావితరాలకు ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్‌ఫేర్ జెడి మధుసూదన్‌రావు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిఇఒ నాగరాజు, డిసిఒ మురళీకృష్ణ, జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్ దాస్, ఇమామ్‌వలి, వైఎస్ఆర్ లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత డాక్టర్ శాంతి నారాయణ, కృష్ణమూర్తి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రంగస్వామి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మరోమారు వైసిపిని ఆదరించండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని ఆదరించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన పట్టణంలోని 27వఆర్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

సీయం జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు..!

(మొదటి పేజీ తరువాయి) ప్రక్కన, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల మైదానాలను ముఖ్యమంత్రి సభా వేదిక, వీఐపీ, ఇతరత్రా వాహనాల పారి ్కంగ్ స్థలాలను ఖరారు చేయడానికిగాను పరిశీలించి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితో వివిధ అంశాలపై చర్చి ం చారు. అనంతరం కలెక్టర్ బి.గౌతమి మీడి యా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉరవ కొండ పర్యటనకు సంబంధించి బహిరంగ సభ, పార్కింగ్ కోసం స్థలాలను ప్రాథమి కంగా పరిశీ లించడం జరిగిందన్నారు. ఈనెల 20న జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉరవకొండకు వస్తారని ఆయన సూచనల మేరకు సభా స్థలి, పార్కింగ్ స్థలాలను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమ ంత్రి పర్యటన విజయవంతానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ సహక రించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివా సులురెడ్డి, డీఎస్పీ నరసింగప్ప, తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ అమృ త్‌రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేంద్ర్‌బాబు, ఈఈ షేశాద్రి శేఖర్, డీఈఈ రవిచంద్రశేఖర్, ఫైర్ ఆఫీసర్ భీమలిం గయ్య,ఆర్‌అండ్‌బీ డీఈఈ కాటమయ్య, ఏఈ కావ్య, విద్యుత్ ఏఈ గురుమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈ ఫమీదా, పంచాయతీరాజ్ ఏఈ మణిభూషణ్, ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రిస్వామి, రూరల్ మండల అధ్యక్షులు సుంకన్న, మండల సమనయ కర్త ఓబన్న, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరా జు ఇతర నాయకులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ బి.గౌతమి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

పెద్దవడుగూరులో పట్టు కోసం వైసీపీ.. టీడీపీ యత్నాలు

(మొదటి పేజీ తరువాయి) వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున నేనే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటాను, ఎంపి అభ్యర్థిగా శంకర్‌నారాయణ ఉ ంటారు. టిడిపి తరుపున ఎవరో అభ్యర్థి చెప్పండి చూద్దాం అంటూ సవాల్ విసరడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. చాలా మంది టిడిపి నేతలు జనాల్లోకి వెళ్లడం లేదని టికెట్లు ఇచ్చిన తర్వాత చంద్రబాబును చూసి గెలిచిపోవచ్చని ఊహల్లో బ్రతుకుతున్నారని, అది సరికాదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కూడా అభ్యర్థులు ఎవరెవరన్నది త్వరగా ప్రకటించి జనాల్లోకి పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రకాష్‌రెడ్డి... ముందు నీ టీకెట్ సంగతి చూసుకో

టిడిపిలో టీకెట్ ఎవరికి ఇవ్వాలో చంద్రబాబుకు బాగా తెలుసు, తప్పుడు రాతలు రాయిస్తూ శునకానందం పొందుతున్నావు - ఈ శ్రద్ధ ఏదో ప్రజలకు మంచి చేయడంలో చూపించు, భవిష్యత్‌కు గ్యారంటీలో మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్,జనవరి18ప్రభాతవార్త:

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తన టీకెట్ విషయంలో ఉన్న భయంలో టిడిపిలో టీకెట్ల మీద కామెంట్ చేస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. గురువారం అనంత రూరల్ మండలం కక్కల పల్లి కాలనీ పం చాయితీ నందమూరినగర్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంను మండల, స్థానిక నాయకులతో కలసి చేపట్టి ఇంటింటికి తిరిగిటిడిపి మిని మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి అందులో ఉన్న పథకాల గురించి ప్రజలకు వివరిం చారు.ఈ మేనిఫెస్టో మహిళాలు, రైతులు,నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకుని బాబు తీసుకరావడం జరిగిందన్నారు.భవిష్యత్‌లో మరిన్నీ పథకాలు తీసుకోచ్చే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాప్తాడులో టిడిపి టీకెట్ ఎవరికి ఇవ్వాల న్నది అధినేత చంద్ర బాబునాయుడు బాగా తెలుసునని ముందు నీ టీకెట్ సంగతి చూసుకో వాల ంటు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రె డ్డిపై నిప్పులు చేరిగారు. ఎమ్మెల్యే శునకా నందం పొందడానికి తన అనుకూల పత్రికల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నా రని ఇవన్నీ కేవలం కొద్ది రోజులు మాత్రమేన్నారన్నారు. ఇలాంటీ రాతలు రాయించే దాంట్లో ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేసే దానిపై ఉంచి ఉంటే బాగుండేదన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ముందు నీ టీకెట్ విష యంలో గ్యారెంటీ ఉందో లేరో చూసు కోవాలని ఆమె ఎద్దేవా చేశారు. రాప్తాడులో నువ్వు నీ సోదరులు చేసిన అక్రమాలు దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చిన నీన్ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ భయంతోనే ఎమ్మె ల్యే ప్రకాష్‌రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఉన్న రెండు నెలలు ప్రజలకు మంచి చేసే దానిపై దృష్టి పెట్టాలని ఆమె హితవు పలికా రు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్,మాజీ కన్వీనర్లు,మాజీ జెడ్‌పిటిసి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,మహిళాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నందమూరినగర్‌లో పర్యటిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత.

బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ మేని ఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం.

తెలుగు జాతి ఔనత్యాన్ని దశ దిశలా చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు - లలితకళాపరిషత్‌లో రక్తదాన శిభిరం.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం - సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీనటుడు శివాజీ, నాగినీడు - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న తెలుగుదేశ ంపార్టీ నాయకులు

రక్తదానం చేస్తున్న దృశ్యం - అన్నదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

.తెలుగు వారి ఆరాధ్య నటుడిగా దైవంగా తెలుగు జాతి ఔనత్యాన్ని ప్రజలు నలుమూలల చాటిన చిరస్మరణీయుడు నందమూరి తారక రామా రావు అని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి కొనియాడారు. గురువారం నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం శిల్పారా మంలో ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి, లలితక కళాపరిషత్‌లో రక్తదాన శిభిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లా డుతూ.. ఎన్టీఆర్ వర్ధంతి జయంతులను ప్రతి ఏటా జిల్లా ముఖ్య కేంద్రంలో పెద్ద ఎత్తున చేపడుడతున్నామని, ఎన్టీఆర్ విప్లవాత్మక భావాలతో ప్రజల్లో.. పాలకుడు ఏ విధంగా ఉండాలి, నిజాయితీగా ఎలా వ్యవహరించా లి అనే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎన్నిక కాక మునుపు అవినీతి అక్రమాలతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అతలాకుత లమై అసంతృప్తి జ్వాలలు ఎగిసి పడే సమయంలో, కారు చీకటి లో కాంతి రేఖలా తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి రాష్ట్రం లో అన్ని వర్గాల కోసం పార్టీ ఉందని తెలియజేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయా లను సిద్ధాంతాలను మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు కొనసా గిస్తున్నారని పేర్కొన్నారు.

100 మంది రక్తదానం : లలిత కళాపరిషత్‌లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిభిరానికి విశేషమైన స్పందన లభించింది. ఉదయం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి రక్తదాన శిభిరం ప్రారంభించారు. 100 మంది రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ రక్తదాన నిధికి అందించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందించారు.

ఆసుపత్రిలో అన్నదానం రోగులకు బెడ్లు పంపిణీ : ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వాసుపత్రిలో 1000 మంది రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు సరిపూటి రమణ ఆధ్వర్యంలో సాయినగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా ఆయన వడ్డించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు : ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని లలిత కళాపరిషత్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్టీఆర్ పాటలతో డ్యాన్సులతో ప్రాంగణం హోరెత్తింది. సినీ నటులు శివాజీ, నాగినీడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజీవ్‌రెడ్డి, సాలార్‌బాషా, నటేష్‌చౌదరి, దిష్‌నాగ రాజు, నారాయణస్వామి యాదవ్, సుధాకర్‌యాదవ్, ముక్తియార్, జేఎం బాషా, సురేంద్ర, గోపాల్‌గౌడ్, మార్కెట్ మహేష్, వన్నూరు, బంగి నాగ, తెలుగు మహిళలు, విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, సరల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

బిసి వర్గాలపై ఉక్కుపాదం మోపిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే

- ఓటు బ్యాంకు రాజకీయాలు బిసి వర్గాలను పావులుగా వాడుకొన్నారు - బీసిలను అనిచివేతకు కేరాఫ్ వైకాపా
- జయహో బిసి సదస్సులో ధ్వజమెత్తిన మాజీ మంత్రి పల్లె, టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికాలు

ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త : రాష్ట్రంలో బిసి వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడు కుని అనంతరం వారిపై ఉక్కుపాదం మోపిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణలు ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో స్థానిక ఐటిఐ కళాశాలలో గురువారం పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అట్టహాసంగా జయహో బిసి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా బిసి నేతలు కుంటిమద్ది రంగయ్య, సామకోటి ఆదినారా యణ, బోయ రామాంజినేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె, అంబికాలు మాట్లాడుతూ... వైసిపి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ప్రముఖ బిసి నాయకులు 75 మందికి పైగా దాడులు నిర్వహించి వారిని మట్టుబెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. 25వేల మంది బిసి నేతలపై అక్రమ కేసులు బనాయించగా వారు తలదాచుకునందుకు పక్కరాష్ట్రాలకు తరలిపోవడం హృదయ విదారక సంఘటనగా వారు అభివర్ణించారు. మరీ ముఖ్యంగా 62 కార్పోరేషన్లును బిసి వర్గాలకు కేటాయించి పలు పదవులు వారికి కట్టబెట్టి వారిని ఉత్సవ విగ్రహాలుగా నిలబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు హయాంలో బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించగా తుగ్లక్ పాలనలో వారికి కోత విదించి 24 శాతానికి తగ్గించి రాజ్యాంగ బద్ధంగా వారికి రావాల్సిన బిసి పదవులను రద్దు చేశారన్నారు. రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాలకుపైగా అసైన్డ్ భూములను కబ్జా చేసి నిమ్కుకు నీరెత్తినట్లుగా ఉండడం సబబేనానని వారు ప్రశ్నించారు. ఎన్టీఆర్ హాయం నుంచి నేటి వరకూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బిసీ వర్గాలను చైతన్యవంతులను చేసి వారికి చట్టసభల్లో హక్కులు కల్పించామన్నారు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా బిసి వర్గాల